# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారము , సెప్టెంబర్ 22, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- I నంబరు --1

శక సంవత్సరము - 1925, భాద్రపదం -31

**MONDAY, THE 22 nd SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- I No. - 1**
**31 - BHADRA , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | మహమ్మద్ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పదకొండవ సమావేశము : మొదటి రోజు )**

**సోమవారము, సెప్టెంబరు 22, 2003**

**సభ ఉ. గం. 9.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

**విషయ సూచిక**

1. సంతాప ప్రతిపాదన

శాసనసభ్యుడు శ్రీ సయ్యద్ సజ్జాద్ గారి మృతిపట్ల

--------

## సంతాప ప్రతిపాదన

## శాసనసభ్యుడు శ్రీ సయ్యద్ సజ్జాద్ గారి మృతిపట్ల

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, కార్వాన్ శాసనసభ్యుడు ఎమ్.ఐ.ఎం. పార్టీకి చెందిన శ్రీ సయ్యద్ సజ్జాద్ గారు జూన్ 2వ తేదీన ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం నాకు ఎంతో బాధ కలిగించింది. ఆయన వయస్సు కేవలం 52 సంవత్సరాలు. ప్రజా జీవితంలో, రాజకీయాల్లో ఆయనకు ఎంతో భవిష్యత్తు ఉన్నదని అనుకొంటున్న సమయంలో ఆయన చిన్న వయస్సులో చనిపోవడం బాధాకరం. శ్రీ సజ్జాద్ గారు షా-ఇనాయత్‌గంజ్‌లో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి,

బహదూర్‌పురాలో చిన్న వ్యాపారం చేసుకొంటూ రాజకీయాల్లోకి రావడం జరిగింది. 1989వ సంవత్సరంలో ఆసిఫ్‌నగర్ నియోజకవర్గం నుండి 5 సంవత్సరాలపాటు ప్రాతినిధ్యం వహించారు. 1999వ సంవత్సరం నుండి కార్వాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిజామ్ క్లబ్ కార్మిక సంఘం అధ్యక్షునిగా 13 సంవత్సరాలపాటు కొనసాగారు. శాసనసభలో ఆయన చాలా యాక్టివ్‌గా ఉండేవారు. అంత యాక్టివ్‌గా ఉన్న మనిషి ఇంత తొందరగా చనిపోతాడని అనుకోలేదు. ఆయన హృద్రోగంతోనూ, మధుమేహం వ్యాధితోను బాధ పడుతున్నప్పటికీ చెక్ చేయించుకోకుండా ఓవర్ కాన్ఫిడెన్స్‌గా ఉన్నారని తెలిసింది. జూన్ 2వ తేదీన ఆయనకు గుండెపోటు రావడం, ఎం.జె. రోడ్డులో ఉన్న ' కేర్ ' ఆసుపత్రిలో చేర్చడం, ఆపరేషన్ థియటర్‌లోకి వెళ్లే ముందే ఉదయం 9-10 గంటల మధ్య మరణించడం జరిగింది.

ప్రజాజీవితంలో కొంత టెన్షన్ ఉన్నప్పటికీ ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం అవసరం. ఆయన చనిపోయినప్పుడు వెళ్లి విచారించగా,ఆయనకు హృద్రోగ సమస్య గత కొంతకాలంగా ఉన్నప్పటికీ నెగ్లెక్ట్ చేశారని చాలమంది చెప్పడం జరిగింది. చిన్న వయస్సులోనే ఆయన చనిపోవడం అన్నది చాలా బాధాకరమైన విషయం. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులకు, వారి బంధువులకు, వారి పార్టీ వారికి కూడా నా సానుభూతిని తెలియజేస్తున్నాను. వీరి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, సహచర శాసనసభ్యులు, మజ్లీస్ పార్టీ సభ్యుడు శ్రీ సయ్యద్ సజ్జాద్ గారి అకాల మరణం మమ్మల్ని, మా కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షాన్ని తీవ్రమైన దిగ్భ్రాంతికి గురి చేసింది. శాసనసభలో సజ్జాద్ గారు ఏ విషయాన్నైనా చెప్పాల్సి వచ్చినప్పుడు చాలా అగ్రెసివ్‌గా ప్రజంట్ చేసే వారు. బలహీన వర్గాలకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి, పేద వారికి సంబంధించిన సమస్యలు శాసనసభలో ప్రస్తావించేప్పుడు చాలా ఫోర్సిబుల్‌గా, వారి యొక్క బాధను కళ్లకు కట్టినట్లుగా, ఇక్కడ కనిపించేలా ఆయన మాటలు, వ్యవహారాలు కనిపించేవి. 52 సంవత్సరాలకే ఆయనకు నూరేళ్లూ నిండిపోయాయి. ఈ సంఘటన మమ్మల్ని చాలా బాధ పెట్టింది. 1989వ సంవత్సరంలో ఆసిఫ్‌నగర్ నియోజకవర్గం నుండి, 1999వ సంవత్సరంలో కార్వాన్ నియోజకవర్గం నుండి ఆయన శాసనసభ్యునిగా ఎన్నికై, దాదాపు 9 సంవత్సరాలకు పైగా ఈ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన నిగర్వి. ఆయన ఆలోచనా విధానం పరిశీలిస్తే సెక్యులర్ విధానం కనిపిస్తుంది. ట్రేడ్ యూనియన్ నాయకుడి మాదిరిగా, శ్రామిక సంఘాల గురించి మాట్లాడినప్పుడు వారి గురించి ప్రత్యేకమైన దృష్టితో వారి పక్షపాతిగా వ్యవహరించేవారు. వారు మన మధ్య నేడు లేకపోవడం ఒక లోటు. ఎం.ఐ.ఎం పార్టీకి మరింత లోటు అని తెలియజేస్తున్నాను. ఆయన కుటుంబానికి మా కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షం తరఫున ప్రగాఢమైన సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి లోటు లేకుండా భగవంతుడు మేలు చేయాలని ప్రార్థిస్తున్నాను. మా కాంగ్రెస్ శాసనసభా పక్షం తరఫున మరోమారు ఎం.ఐ.ఎం. శాసనసభా పక్షం నాయకులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ సభలో ఆయన లేని లోటు మనందరకు తీరనిదని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. కె. హరిబాబు(విశాఖపట్నం) :- అధ్యక్షా, కార్వాన్ శాసనసభ్యులు శ్రీ సయ్యద్ సజ్జాద్ గారి అకాల మరణం అత్యంత బాధాకరం. వారు హృద్రోగంతో అతి చిన్న వయస్సులో చనిపోయారు. గత శాసనసభ సమావేశాల్లో వారి ప్రక్క సీటులో నేను ఉండేవాడిని. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రత్యేకించి మైనారిటీల సంక్షేమం విషయమై, భాగ్యనగర్‌కి సంబంధించిన విషయాలను శాసనసభదృష్టికి తేవడానికి ముందు ఉండే వారు. అటువంటి చురుకైన శాసనసభ్యులు నేడు మన మధ్య లేకపోవడం విచారకరం. మా భారతీయ జనతాపార్టీ శాసనసభ పక్షం తరఫున వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI(Charminar) : Madam Speaker, that is the nature of life, wherein life and death are inseparably linked. The very moment that the human being comes into this world, it has been proved that he is going to die one day.

Madam Speaker, Mr. Syed Sajjad's departure from this world on 2nd of June came as a shock to all of us . In fact, on the 1st of June, in the morning, we had met him and talked about so many things like development of the party and its functioning. Then on 2nd of June, early in the morning, I had received a telephone call informing me that he has been taken to Care Hospital. By the time we went over there, everything was over. In fact, Syed Sajjad expired in front of me. Madam Speaker, his death is a great loss to me. Madam Speaker, this man is not only a great leader of Muslim Community but also of the underprivileged. Therefore, he had a great following in his Constituency from the people belonging to SC and BC Communities. Madam, it is a fact that he got an aggressive image. But, after 1999 election, entirely a different Sajjad came to the fore, wherein he believed in the practice of taking with him all the people. Madam Speaker, he is a hard worker and spent a reckless life. Of course, these are the personal things, which can be said by people. His demise is a great loss to me and in fact, I feel that some part of my body was separated from me.

Madam, last year, Doctors were telling to him and even we were telling to him that he has to go for Angiogram. But for some reason or the other, he could not undergo that test. In fact, myself and Akbar fixed an appointment in Care Hospital four months ago. In the meanwhile, some problem has arisen in his constituency and Sajjad has to attend to that and we also had attended to that. Madam Speaker, his life is a great example to others. In the present day, where so much of apathy and distrust was shown towards politicians, the way in which Mr. Sajjad has been looked upon by the general public as their true representative, is certainly an example for others. Madam Speaker, he is a tireless worker. This man is not having enough time even to go for an angiogram and that itself is an example as to how much of hard work was he doing.

Madam Speaker, secondly, he was also president of Nizam's Club workers union. Two days before his expiry, he organized a strike and got all the problems solved for the workers. He is courageous in nature. He has many characteristics. He is a very kind father. He has three unmarried daughters and three sons. He has taken blows for the party and has also given back many blows. This shows he is a man of courage and conviction.

Madam Speaker, many times Mr. Sajjad came to you and made repeated requests with regard to the problems faced by Ex-Service men in his constituency, particularly with regard to the quarters. You were kind enough to forward his petition to the Petitions Committee and the Petitions Committee in turn, also gave its approval for the said request. The best way to pay tribute to Mr. Sajjad was to see that the said problem may be sorted out for once and for all. Mr. Sajjad may be remembered in many instances. In the year 2000, Hyderabad City has faced severe floods. This man has worked day and night, continuously for three to four days, without sleep, along with Sri Thammineni Sitaram, the minister who was deputed to attend to the flood relief works. Mr. Sajjad was instrumental in evicting people from Nadeem Colony and Heera Nagar to safer places. Through you, I would like to bring to the notice of the Hon'ble Chief Minister that these are the problems about which Mr. Syed Sajjad has showed his concern. He always wished that these problems are to be solved. The best tribute to a friend and colleague of this august house is to ensure that the Nadeem Colony problem should be solved for once and for all. I would like to request the Hon'ble Chief Minister, through you, to announce the establishment of a Government Junior College and Degree College in the name of Syed Sajjad. That is a fitting tribute to our departed friend and colleague. Yes, I know that there is Model Code of Conduct in effect, but the Government can consider this proposal even after the elections, i.e., a Junior College and Degree college may be established in the name of Late Sri Syed Sajjad.

Madam Speaker, I can only say that myself, Akbar, Mumtaz and MIM Party as a whole, will feel extremely difficult to find such a faithful soldier of the party. It is always going to be a difficult one. All I can say is that the Almighty Allah may fill his grave with noor.

Let us hope that we will remember him for a long time. With these few words, I would like to resume my seat. Thank you for giving me this opportunity.
ఉ. 9.40

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, జూన్ రెండవ తేదీన ఎమ్.ఐ.ఎమ్. పార్టీ శాసన సభ్యుడు, మంచి మిత్రుడు అకాల మరణం చెందడం జరిగింది. నేను ఆ వార్త వినగానే నమ్మలేదు. ఏ నాడూ కూడా ఆయన తన ఆరోగ్యాన్ని లెక్కచేయలేదు. ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ప్రజా సమస్యలు వస్తే ఆయన స్పందించే వారు. ప్రత్యేకంగా పాత బస్తీలోనూ, తదితర ప్రదేశాలలో ఉన్న మైనారిటీల సమస్యల విషయంలో ఆయన నిర్భయంగా శాసన సభలో మాట్లాడే వారు. ప్రజా సమస్యలను తాను నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే వారు. వాటి సాధన కోసం ఎంతో కృషి చేసే వారు. ఆయన నాకు మంచి మిత్రుడు. సోదర శాసన సభ్యుడు సజ్జాద్ మరణించడం చాలా బాధాకరమైన విషయం. ఆయన తనకు తెలుగు భాష సరిగా రాకపోయినా, తాను స్పష్టంగా మాట్లాడలేకపోయినా సరే మేము నిర్వహించే కార్యక్రమాలకు మా పార్టీ తరఫున వారిని మేము బహిరంగ సభలకు ఆహ్వానించినట్లయితే వచ్చే వారు. ఆయన మైనారిటీస్‌కే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు తాను మోరల్ సపోర్టు ఇస్తాను అన్నట్లుగా ఉండే వారు. ఎమ్.ఐ.ఎమ్. పార్టీ తరఫున మేము నిర్వహించే సభలకు వారు రావడం వల్ల ప్రజలందరూ కూడా ఆయన మైనారిటీల సమస్యలనే కాకుండా తమ సమస్యలను కూడా చూస్తారు అన్న విధంగా ఉండేది. ఆయన జీరో అవర్‌లో ఏదైనా సమస్య వస్తే , ఆ సమస్య గురించి తమరిని ఎట్రాక్ట్ చేసే విధంగా మాట్లాడి, సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేవారు. సమస్య యొక్క ప్రాధాన్యతను బట్టి స్పందించి ఆయన సభలో మాట్లాడే వారు. ఆయన నాకు మంచి మిత్రుడు కూడా . అటువంటి వ్యక్తి ఊహించని విధంగా మరణించడం జరిగింది. ఆయన మరణం పట్ల సి.పి.ఐ పార్టీ తరఫున నేను మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు (సిద్ధిపేట): అధ్యక్షా, ఒక పేద కుటుంబంలో జన్మించి శాసన సభ్యుని స్థాయి వరకు ఎదిగిన మా మిత్రుడు సయ్యద్ సజ్జాద్ గారి అకాల, ఆకస్మిక మృతి దురదృష్టకరం, విచారకరం మరియు అందరికీ బాధాకరం . వారు

جناب ٹی-دیویندر گوڑ- یہ بڑی افسوس کی بات ہے کہ ہمارے ساتھی رکن مسٹر سید سجاد صاحب اب اس ایوان میں نہیں رہے ان کی اچانک موت ہو گئی- ان کے انتقال کی خبر سنتے ہی میں انکے گھر گیا تھا ان کے افراد خاندان کو پرسہ دیا- اسپیکر صاحب آپ اچھی طرح جانتے ہیں کہ جو مسئلہ ان کے پاس آتا اس کو بہت ہی اچھی طرح ایوان میں پیش کرتے- وہ اپنا کوئی انفرادی مسئلہ کو لیکر نہیں آتے تھے بلکہ عوامی مسئلہ ہی کو لے کر اکثر میرے پاس آیا کرتے تھے اور بہت ہی محبت سے بات چیت کرتے تھے- وہ میرے بہت ہی اچھے دوست تھے وہ گزر چکے ہمیشہ مجھے ان کی یاد آتی ہے- زیرو اوور میں اکثر ہوم ڈپارٹمنٹ کے متعلق مسائل کو اٹھاتے تھے - میں اللہ تعالی سے دعا کرتا ہوں کہ انکے افراد خاندان کو صبر جمیل عطا فرمائے -

جناب اکبر الدین اویسی- محترمہ اسپیکر صاحب آج سید سجاد صاحب ہمارے درمیان نہیں ہے- یہ انتہائی افسوس کی بات ہے ان کے انتقال سے ہماری جماعت کو نقصان ہوا غریب عوام کو نقصان ہوا- سید سجاد صاحب سے میرے خاص دوست تھے وہ ایک ہمدرد انسان تھے اور سید سجاد صاحب میں خاص بات یہ تھی کہ مذاق کو سہتے تھے - میں اکثر انہیں مذاق میں کہا کرتا تھا کہ آپ نہ صرف حلقہ کاروان کے ایم ایل اے ہیں بلکہ آپ آندھرا پردیش کے ایم ایل اے ہیں- جہاں کہیں بھی عوامی مسئلہ پیدا ہوتا تو سب سے پہلے سید سجاد صاحب وہاں پر پہنچ جاتے- آج سجاد صاحب ہمارے درمیان میں نہیں رہے- میں نے کیر ہاسپٹل میں appointment لے لیا تھا ڈاکٹر نے انہیں 3 تاریخ کو آنے کیلئے کہا تھا لیکن بد قسمتی سے وہ 2 تاریخ ہی کو انتقال کر گئے - اگر ان کا انتقال نہیں ہوتا تو ان کا 3 تاریخ کو انجیوگرافی ہونے والا تھا اور ان کی جان بھی بچ جا سکتی تھی- اب وہ ہمارے درمیان میں نہیں رہے- نہ صرف حلقہ کاروان کے عوام بلکہ پرانے شہر کے غریب مظلوم مسلمانوں کو ہمدرد تھے اور پچھڑے ہوئے طبقات کے ساتھ بھی بہت ہمدردی رکھتے تھے - وہ عوام مسائل سے دلچسپی رکھنے والے لیڈر تھے- میں اللہ تعالی سے دعا کرتا ہوں کہ ان کی قبر کو نور سے بھر دے اور ان کے افراد خاندان کو صبر جمیل عطا فرمائے- آپ نے مجھے جو بات کرنے کا موقع دیا میں اس کا شکریہ ادا کرتا ہوں-

9.50

మేడమ్ స్పీకర్ :  '' ఆంధ్రప్రదేశ్ శాసన సభా సభ్యులు శ్రీ సయ్యద్ సజ్జాద్‌గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ  శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ సయ్యద్ సజ్జాద్‌గారు 1989-94 సంవత్సరములలో ఆసిఫ్‌నగర్ మరియు 1999 సంవత్సరము నుండి 2003 జూన్ 2వ తేదీ వరకు కార్వాన్ నియోజక వర్గాలకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు.  వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.  తొలి నుంచి మజ్లిస్ పార్టీ కార్యకర్తగా ప్రజా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని తన వాగ్దాటితో మైనారిటీ వర్గాల ప్రజల మెప్పుపొందారు.  వీరు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరియు పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు.

వీరు కొంతకాలంగా మధుమేహం వ్యాధితో బాధపడుతూ గుండె పోటు రావడంతో నగరంలోని కేర్ ఆసుపత్రిలో 2003 జూన్ 2వ తేదీన మరణించారు. వీరి వయస్సు 52 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

{ THEN THE HOUSE OBSERVED TWO MINUTES SILENCE NEM COM}

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow the 23rd September, 2003.

{ Then the House adjourned at 09.55 a.m., to meet again at 8.30 a.m., Tuesday, the 23rd September, 2003. }